| | |
|---|---|
| తెలుంగు(6:1183) | తెలుఁగు(6:1183) |
| పసిండి(3:308) | పసిఁడి(1:5337) |
| మునింగి(1:3668) | మునిఁగి(1:3199) |
| వెలంది(1:5330) | వెలఁది(1:5332) |

## 1.10.1.4 హల్లుల ద్విత్వ-అద్విరుక్త అంతరత

(variation of -geminate/non-geminate)

| | | |
|---|---|---|
| క్క/క | ఒక్క(1:3047) | ఒక(1:2816) |
| | ఒక్కరుఁడు(1:808) | ఒకరుఁడు(3:5577) |
| గ్గ/గ | డిగ్గి(1:470) | డిగి(1:3607) |
| చ్చ/చ | అచ్చట(1:485) | అచట(1:2007) |
| | ఇచ్చట(1:2477) | ఇచట(1:2879) |
| | ఎచ్చట(1:5710) | ఎచట(2:5473) |
| ట్ట/ట | అట్టుల(2:2780) | అటుల(1:1339) |
| | ఎట్టుల(2:9484) | ఎటుల(1:3501) |
| | ఇట్టులు(5:3813) | ఇటులు(1:1185) |
| ద్ద/ద | నిద్దుర(1:2088) | నిదుర(1:2890) |
| న్న/న | కన్నులు(1:4600) | కనులు(1:952) |
| | నిన్ను(1:1820) | నిను(1:2522) |
| | నన్ను(1:1816) | నను(1:3541) |
| ప్ప/ప | అప్పుడు(1:2969) | అపుడు(1:4535) |
| | ఇప్పుడు(2:2177) | ఇపుడు(1:2952) |
| | ఎప్పుడు(2:892) | ఎపుడు(1:5846) |
| మ్మ/మ | మమ్ము(1:1414) | మము(2:3847) |
| | మిమ్ము(1:1587) | మిము(1:3518) |
| ల్ల/ల | ఇల్లు(1:3106) | ఇలు(4:1273) |
| | తల్లి(1:1919) | తలిదండ్రులు(1:3795) |
| | విల్లు(1:256) | విలు(1:4821) |
| వ్వ/వ | అవ్వల(1:4193) | అవల(1:5352) |

## 1.10.2 అచ్చులలో వర్ణాంతరత (variation of vowels)

### 1.10.2.1 దీర్ఘాచ్చు+అద్విరుక్తహల్లు/హ్రస్వాచ్చు+ద్విత్వహల్లు

(long vowel+non geminate consonant/short vowel+geminate consonant)

| | |
|---|---|
| ఈయ(1:174) | ఇయ్య(1:4387) |
| ఏది(1:686) | ఎద్ది(1:1062) |
| పూవు(1:2734 ) | పువ్వు(1:5280) |

### 1.10.2.2 ఐ/ఏల అంతరత

మై(1:3498)(=శరీరం) మేను(1:93)

### 1.10.2.3 అయి/ఐల అంతరత

| | |
|---|---|
| మయి(1:3460) | మై(1:3498) |
| సయిదోడు(5:497) | సైదోడు(1:5022) |

### 1.10.2.4 అవు/ఔల అంతరత

| | |
|---|---|
| చవు(1:1235) | చౌ(1:5282) |
| కవుంగిలి(4:6050) | కౌఁగిలి(6:150) |

### 1.10.2.5 -ఇయ/-ఎల అంతరత

| | |
|---|---|
| కన్నియ(1:1106) | కన్నె(1:2870) |
| గద్దియ(2:6682) | గద్దె(2:7638) |

తద్భవరూపాలు

| | |
|---|---|
| మల్లియ(4:2937) | మల్లె(4:3169) |

వన్నియ(1:3018)　　వన్నె(1:1392)

## 1.10.3 సానునాసిక-నిరనునాసిక అంతరత

అతఁడు(1:175)　　అతడు(6:2819)
ఎసఁగు(1:236)　　ఎసగు(6:9526)
పసిఁడి(1:1605)　　పసిడి(2:8329)

## 1.10.4 ధ్వని పరిణామాలు

### 1.10.4.1 పరిహార దీర్ఘత (హల్లోపకృత స్వరదీర్ఘత)

(compensatory lengthening)

సగము(1:1624)　　సాము(5:4026)

"అలరుఁగౌసల్యక-య్యన్నంబు సగము"

"సాము జామింట భ-స్మము సేయగలవు!"

మొగిడ్చి(2:8943)　　మోడ్చి(1:2700)

"దొనలునుఁజూచి చే-దోయి మొగిడ్చి"

"పాణియుగ్మము మోడ్చి-భక్తినిట్లనియె"

చుట్టములు(6:1699)　　చుట్టాలు(1:1947)

"వలసినచోట నీ-వంటి చుట్టములు"

"చుట్టాలు నీవును-సుఖమునుండు"

### 1.10.4.2 పదాది హల్లోపం

(loss of the word initial consonant)

| **లోపించని రూపాలు** | **లోపించిన రూపాలు** |
|---|---|
| నెగయ(1:1667) | ఎగయు(1:3325) |

| | |
|---|---|
| నేను(1:1842) | ఏను(2:8075) |
| మేము(1:1949) | ఏము(1:2871) |

### 1.10.4.3 పదమధ్యాక్షరచ్యుతి (loss of medial syllable)

| **చ్యుతంకాని రూపాలు** | **చ్యుతమైన రూపాలు** |
|---|---|
| నిక్కువము(1:1920) | నిక్కము(1:5840) |
| పళ్ళెరము(1:1606) | పళ్ళెము(2:2266) |

### 1.10.4.4 స్వరవిశ్లేషం (anaptyxis)

| స్వర విశ్లేషణపొందని రూపాలు | స్వరవిశ్లేషణపొందిన రూపాలు |
|---|---|
| కన్య(1:2077) | కన్నియ(1:2818) |
| నిద్ర(1:2888) | నిద్దుర(1:2088) |

### 1.10.4.5 అక్షరాధిక్యత (additional of syllable)

| **సాధారణరూపాలు** | **అక్షరాధిక్యతనొందినరూపాలు** |
|---|---|
| కన్య(3:1167) | కన్యక(6:5475) |
| చరించు(2:4753) | చరియించు(2:7505) |

### 1.10.4.6 పదమధ్యస్వరలోపం (syncope)

**(i) -ఉ-లోపం**

| | |
|---|---|
| కనుఁగొని(1:2332) | కన్గొని(5:2735) |
| కలుగు(1:513) | కల్గు(1:1020) |
| కాలువ(1:3904) | కాల్వ(2:5538) |
| పొలుచు(1:2725) | పోల్చు(3:2080) |

| | |
|---|---|
| వీడుకొని(3:6071) | వీడ్కొని(1:354) |
| వేడుక(1:137) | వేడ్క(1:241) |

**(ii) -ఇ-లోపం**

| | |
|---|---|
| కలిగి(1:3899) | కల్గి(1:2571) |
| కలిమి(1:285) | కల్మి(3:2909) |
| కూరిమి(1:3244) | కూర్మి(2:7882) |
| కోరిక(1:12) | కోర్కి(2:2186) |
| కొలిచి(1:1672) | కొల్చి(1:4981) |
| చెలిమి(2:675) | చెల్మి(1:1267) |
| తాలిమి(2:109) | తాల్మి(1:294) |
| నిలిపి(1:1580) | నిల్పి(1:2574) |
| బలిమి(1:380) | బల్మి(4:3963) |
| వెలితి(1:3506) | వెల్తి(1:3852) |

## 1.10.4.7 వర్ణ వ్యత్యయం (metathesis)

"ఒక మాటలో రెండు ధ్వనులు పరస్పరం స్థానం మార్చుకోవడం వర్ణ వ్యత్యయం (metathesis)." (సుబ్రహ్మణ్యం, 1997:257)

| -జరగని రూపాలు | -జరిగిన రూపాలు |
|---|---|
| అనగ(1:3551) | నాక(1:5471) |
| అనవుఁడు(1:2353) | నావుడు(1:5671) |

## 1.10.4.8 అగ్రాగమం (prothesis)

| -రానిరూపం | -వచ్చినరూపం |
|---|---|
| రథము(1:1733) | అరదంబు(2:5137) |

## 1.10.4.9 పదాది సంయుక్తాక్షరంలో రెండవ హల్లు లోపించటం

| -లోపించనిరూపం | -లోపించిన రూపం |
| --- | --- |
| గ్రద్ద(6:430) | గద్ద(3:4758) |

## 1.10.4.10 స్వరాకర్షణ లేక అచ్చుల పరస్పరాకర్షణ

(vowel harmony or vowel attraction)

| | |
| --- | --- |
| అరుగు(2:6806) | అరిగి(6:9455) |
| ఎఱుంగు(6:5744) | ఎఱింగి(6:8892) |
| పలుకు(1:791) | పలికి(1:823) |

## 1.10.4.11 వర్ణసమీకరణం (assimilation)

ఒక వర్ణం దాని పక్కన ఉన్న వర్ణోచ్చారణకి అనుగుణంగా మారితే దాన్ని వర్ణ సమీకరణం అంటారు.

| | |
| --- | --- |
| నీరు(1:2782) | నీళ్ళు(2:3377) |

* * *

# 2 సంధి విజ్ఞానం (morpho-phonemics)

## 2.0 సంధి:నిర్వచనం

"పరఃసన్నికర్షఃసంహితా" (అష్టాధ్యాయి1:4:109)అని పాణినిమహర్షి సంహితను నిర్వచించారు. సంహిత అంటే వర్ణాల సన్నికర్ష లేక సామీప్యం. రెండు వర్ణాలు అర్ధ మాత్రాకాలం కంటే ఎక్కువ వ్యవధానంలేకుండా ఉచ్చరించ బడటమే సంహిత.

"సంహితైక పదే నిత్యానిత్యా ధాతూపసర్గయోః నిత్యా సమాసే వాక్యేతు సా వివక్షా మపేక్షతే" (వ్యాకరణ మహాభాష్యం)'సంహిత పదంలోను, ధాతూపసర్గల కలయికలోను, సమాసంలోను నిత్యంగా ఉంటుంది. వాక్యంలోమాత్రం వివక్షననుసరించి ఉంటుంది.'

సంహితలో పదాలకు వర్ణలోప, వర్ణాగమ, వర్ణాదేశ ప్రకృతిభావాల్లో ఏదైనా కలగవచ్చు. అలా కలిగితే ఏర్పడే రూపాలే సంధి రూపాలు.

తెలుగు భాషా సంధి సంప్రదాయం సంస్కృత భాషాసంధి సంప్రదాయానికి భిన్నంగా ఉంటుంది. ప్రాచీన తెలుగు వ్యాకర్తలు సంస్కృత సంధి సంప్రదాయాన్ని అనుసరించి వారి వ్యాకరణ నిర్మాణానికి అనుగుణమైన సంధి నిర్వచనాలు ఇచ్చారు.

*ఆంధ్రభాషాభూషణ* కర్త కేతన సంధిని -

"మొదలిపదము తుది వర్ణము
వదలక పైపదము మొదలి వర్ణముతోడన్
గదియగ సంధులు నాఁదగు..." అని నిర్వచించాడు. (ఆం.భా.భూ.)

"ఆది శబ్దాంత వర్ణంబు నంత్య శబ్ద
పూర్వ వర్ణంబుతోఁగూడఁ బొత్తుచేత
సంధియగుఁగారక క్రియా సంగతములు
పెక్కు రూపంబులవి గానిపింతుఁదెలియ" (కావ్యా.చూ.నవమో.:45)అని విన్నకోట పెద్దన సంధిని నిర్వచించాడు. కేతన, పెద్దనల సంధి నిర్వచనాలు పరిశీలిస్తే వారు అంతస్సంధి (internal sandhi)ని మాత్రమే సంధిగా గుర్తించారని తెలుస్తుంది.

చిన్నయసూరికూడా "పూర్వపరస్వరంబులకుం బరస్వరంబేకాదేశం బగుట సంధి యనంబడు" (బాలవ్యా.సంధి.:1) అని సూత్రించి స్వర సంధిని, దానిలోనూ పరస్వ రైకాదేశ సంధిని మాత్రమే సంధిగా పేర్కొన్నాడు. కేతన, పెద్దనల ప్రకారం సంధి అంటే పూర్వ శబ్దాంత్య వర్ణంతో పర శబ్దాది వర్ణం అవ్యవహితంగా చేరటం. బాలవ్యాకర్త సంధి లక్షణంకన్నా కేతన, పెద్దనల సంధి లక్షణాలు కొంత అధికవ్యాప్తిని కలిగిఉన్నా ఇవి తెలుగు భాషలో జరిగే సంధి స్వరూపాన్ని సమగ్రంగా నిరూపించలేవు.

"కొన్ని అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడూ, కొన్ని పదాలు కలిసి వాక్యంగా ఏర్పడేటప్పుడూ వాటిలో ధ్వనులు పరస్పర ప్రభావం వల్లనో లేక చారిత్రక కారణాల వల్లనో మార్పు చెందుతూ ఉంటాయి. ఇటువంటి ధ్వనుల మార్పును సంధి అంటారు." (సుబ్రహ్మణ్యం, 1997:76,77) అన్న సంధి నిర్వచనం తెలుగుభాషా సంధి సంప్రదాయాన్ని చాలావరకు తేటతెల్లం చేస్తుంది.

ఇది రెండు రకాలు.

(i) అంతస్సంధి (internal sandhi) (ii) బాహ్యసంధి (external sandhi)

(i) రెండు అర్థకాలు కలిసి పదంగా ఏర్పడేటప్పుడు జరిగే సంధి.
దీన్నే అంతస్సంధి లేదా పద మధ్యసంధి (internal sandhi) అంటారు.

(ii) పదం ఏర్పడ్డ తర్వాత అంటే- రెండు పదాలు కలిసి పదంగా ఏర్పడే సంధి. దీన్నే బాహ్య సంధి లేదా పదాంత సంధి (external sandhi) అంటారు.

## 2.1 అంతస్సంధి (internal sandhi)

ధాతువు (root)కూ లేదా ప్రాతిపదిక (stem)కూ ప్రత్యయానికీ (affix) సంధి జరిగితే ధాతు ప్రాతిపదికల లోని చివరి అచ్చుకు లోపం నిత్యంగా వస్తుంది.

అను+ఎడు = అనెడు (2:6624)
తెమ్ము+అను = తెమ్మను (2:10412)
పొమ్ము+అను = పొమ్మను (2:9342)
రమ్ము+అని = రమ్మని (2:9354)

# 2.2 బాహ్యసంధి (external sandhi)

ఇది అచ్సంధి, హల్సంధి అని రెండు రకాలు. అజంత రూపాలపై జరిగే సంధి అచ్సంధి. హలంత రూపాలపై జరిగే సంధి హల్సంధి.

# 2.3 అచ్సంధి

ఇది అచ్చుకు అచ్చు పరమైనపుడు, అచ్చుకు హల్లు పరమైనపుడు జరుగుతుంది.

## 2.3.1 అచ్చుకు అచ్చు పరంకావడం

పూర్వ పదాంతంలోనూ, పర పదాదిలోనూ అచ్చులే ఉన్నపుడు పూర్వ పదాంత అచ్చు లోపించడం లేదా లోపించకపోవటం జరుగుతుంది. లోపించనపుడు "యడాగమం" వస్తుంది.

### 2.3.1.1 యడాగమం

పూర్వ పదాంతంలోనూ, పర పదాదిలోనూ అచ్చులే ఉన్నపుడు పూర్వ పదాంత అచ్చు హ్రస్వం అయితే అది లోపించడం లేదా యడాగమం రావటం జరుగుతుంది. యడాగమంలో వచ్చే యకారం "ట్" అనే ఇత్సంజ్ఞచేత పర పదాది వర్ణంగా గ్రహించబడుతుంది. "సంధిలేనిచోట స్వరంబు కంటెం బరంబయిన స్వరంబునకు యడాగమం బగు" (బాలవ్యా.సంధి.:3) అనే సూత్రంచేత బాలవ్యాకర్త ఈ యడాగమాన్ని విధించారు.

చూడక+ఉన్న= చూడక+య్+ఉన్న = చూడకయున్న(3:4667)
మది+ఎట్టులు= మది+య్+ఎట్టులు = మదియెట్టులు(1:222)
మా+అమ్మ= మా+య్+అమ్మ = మాయమ్మ(2:5966)
మీ+ఇచ్చ= మీ+య్+ఇచ్చ = మీయిచ్చ(3:520)

### 2.3.1.2 ఉత్వసంధి

శ్రీరామాయణం కావ్యభాషలో ఉత్వసంధి నిత్యంగా జరిగింది.

పూర్వ పర పదాలలో పూర్వ పదాంతంలో హ్రస్వ ఉకారం ఉన్నపుడు దానికి అచ్చు పరమైతే (పర పదాది వర్ణంగా అచ్చు ఉన్నపుడు) ఆ ఉకారం (పూర్వ పదాంత హ్రస్వ ఉకారం) లోపిస్తుంది.

దీన్నే బాలవ్యాకర్త "ఉత్తున కచ్చు పరంబగునపుడు సంధియగు" (బాలవ్యా.సంధి:1) అని సూత్రించారు.

**(i) పదం+పదం (word+word)**

ఉ+అ నాకు+అబ్బె=నాకబ్బె(1:47)
మీకు+అనుచు=మీకనుచు(1:51)
రాముడు+అందురు=రాముడందురు(1:247)

ఉ+ఆ ఇప్పుడు+ఆనందమయ్యె=ఇప్పుడానందమయ్యె(1:830)
తొంపరలు+ఆడి=తొంపరలాడి(1:454)
రెక్కలు+ఆర్చి=రెక్కలార్చి(1:547)

ఉ+ఇ గుణంబులకు+ఇరవు=గుణంబులకిరవు(1:245)
వరము+ఇచ్చు=వరమిచ్చు(1:311)
సెలలు+ఇచ్చి=సెలలిచ్చి(1:45)

ఉ+ఈ అనుదినంబు+ఈరీతి=అనుదినంబీరీతి(1:1049)
కోర్కులు+ఈడేర్చు=కోర్కులీడేర్చు(1:973)
తప్పదు+ఈమాట=తప్పదీమాట(1:1036)

ఉ+ఉ అలరుచు+ఉన్నంత=అలరుచున్నంత(1:364)
ఎవ్వడు+ఉత్తముడు=ఎవ్వడుత్తముడు(1:230)
ఒడలు+ఉర్వీమీద=ఒడలుర్వీమీఁద(1:553)

ఉ+ఊ ఇటులు+ఊరకున్న=ఇటులూరకున్న(4:5900)
ఇతిహాసము+ఊహించి=ఇతిహాసమూహించి(1:63)
కోరలు+ఊడ్చిన=కోరలూడ్చిన(2:1325)

ఉ+ఎ ఊరు+ఎల్ల=ఊరెల్ల(6:558)
చాయలు+ఎత్తు=చాయలెత్తు(1:73)
జగము+ఎల్ల=జగమెల్ల(1:268)

ఉ+ఏ చక్రము+ఏలె=చక్రమేలె(1:171)
మీరు+ఏమి=మీరేమి(1:1133)
రాముఁడు+ఏపున=రాముడేపున(1:742)

ఉ+ఒ అలరు+ఒందు=అలరొందు(1:421)
ఒకపాదము+ఒఱపు=ఒకపాదమొఱపు(1:83)
నేను+ఒనరించు=నేనొనరించు(1:23)

ఉ+ఓ సోకు+ఓర్వక=సోకోర్వక(1:552)
సోకు+ఓర్చి=సోకోర్చి(1:128)

ఉ+ఔ అడ్డము+ఔఁగాక=అడ్డమౌఁగాక(1:4630)
నీతోడిలోకము+ఔనది=నీతోడిలోకమౌనది(2:3122)

**(ii) పదం+పదకల్పం (word+clitic)**

అందెదను+ఒ=అందెదనొ! (2:2318)
కలదు+ఒ=కలదొ(2:2314)
కాఁడు+ఎ=కాఁడె (3:913)
కావవు+ఏ=కావవే(6:2829)
తోడను+ఎ=తోడనె(1:2615)
నిలుచును+ఓ=నిలుచునో(2:2054)
నిలువదు+ఓ=నిలువదో(2:2054)
వీఁడు+ఏ=వీఁడే(4:1703)

## 2.3.1.3 అత్వసంధి

పూర్వ పరరూపాలలో పూర్వ రూపంలోని చివరి అచ్చుగా ఉండే హ్రస్వ అకారం వైకల్పికంగా లోపిస్తుంది. లోపించనపుడు పూర్వపదాంత హ్రస్వఅకారానికి, పరపదాది అచ్చుకు మధ్య యకారాగమం వస్తుంది. దీనినే బాలవ్యాకర్త "సంధిలేనిచోట స్వరంబుకంటెం బరంబయిన స్వరంబునకు యడాగమంబగు" (బాలవ్యా.సంధి.:3) అనే సూత్రంలో చెప్పారు.

(i) అజాది రూపం పరపదంగా ఉన్నపుడు పూర్వపదంలోని సహజ హ్రస్వ అకారం లోపించిన రూపాలు:

అ+అ ఏల+అయ్య=ఏలయ్య(1:599)
ఒక+ఇంచుక=ఒకించుక(2:10551)
తడయక+అప్పుడు=తడయకప్పుడు(1:722)
మేన+అల్లుండు=మేనల్లుండు(1:4457)

అ+ఆ కోల+ఆట=కోలాట(2:8407)

అ+ఇ ఒక+ఇంత=ఒకింత(6:9890)
ఒక్క+ఇంత=ఒక్కింత(6:1037)
నీవుగాక+ఇతరులు=నీవుగాకితరులు(1:129)

అ+ఉ ఊరక+ఉందు=ఊరకుందు(1:4009)

అ+ఎ చేయుట+ఎల్ల=చేయుటెల్ల(1:1483)
తాల్చుట+ఎల్ల=తాల్చుటెల్ల(2:2678)

అ+ఒ మఱలక+ఒక్క=మఱలకొక్క(1:370)

(ii) అజాది రూపం పర పదంగా ఉన్నపుడు పూర్వ పదంలోని సహజ హ్రస్వ అకారం లోపించని రూపాలు: (యకారం ఆగమంగా వచ్చిన రూపాలు)

| | |
|---|---|
| అ+అ>అయ | మేన+అల్లుని=మేనయల్లుని(1:4446) |
| | రామ+అనియు=రామయనియు(4:5648) |
| | వ్రాసిన+అట్లు=వ్రాసినయట్లు(1:644) |
| అ+ఆ>అయా | తన+ఆవాసము=తనయావాసము(2:345) |
| | నెట్టుక+ఆలంక=నెట్టుకయాలంక(1:740) |
| అ+ఇ>అయి | మఱవక+ఇచ్చి=మఱవకయిచ్చి(2:1888) |
| అ+ఉ>అయు | మఱవక+ఉండె=మఱవకయుండె(1:348) |
| | వెడంద+ఉరంబు=వెడందయురంబు(1:255) |
| అ+ఊ>అయూ | తల+ఊచి=తలయూచి(2:3823) |
| | నిలుపరాక+ఊరక=నిలుపరాకయూరక(2:1688) |
| | పేద+ఊరి=పేదయూరి(3:4759,60) |
| | మన+ఊరి=మనయూరి(6:11920) |
| అ+ఎ>అయె | కానక+ఎందు=కానకయెందు(1:1507) |
| | కోల+ఎల్ల=కోలయెల్ల(1:4131) |
| | వేడుక+ఎల్ల=వేడుకయెల్ల(1:137) |
| అ+ఏ>అయే | ఇల+ఏల=ఇలయేల(2:1925) |
| | ద్విపద+ఏపుమీరఁగ=ద్విపదయేపుమీరగ(1:110) |
| అ+ఒ>అయొ | కానక+ఒడల=కానకయొడల(1:548) |
| అ+ఓ>అయో | ఎన్నక+ఓర్చి=ఎన్నకయోర్చి(2:9708) |
| | తల+ఓర్తు=తలయోర్తు(1:1186) |
| | బాల+ఓరుతువె=బాలయోరుతువె(2:3074) |